# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 217 | వరంగల్ | గురువారం, 21 మే 2026 | పేజీలు : 02


# ధాన్యం కొనుగోళ్లపై ఎమ్మెల్యే సమీక్ష

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**పాలకుర్తి వాణి, జనగామ:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు అయి ఉన్న దాన్యాన్ని స్పెషల్ డ్రైవ్ ద్వారా మిల్లులకు తరలించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా అంశాలపై జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సివిల్ సప్లై అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాసంగి లో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా పంట దిగుబడి గణనీయంగా పెరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు, కాంటాలు, మిల్లులకు లోడింగ్, అన్ లోడింగ్ లలో కొంత ఆలస్యం అవుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సుమారు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, ఇందులో ఇప్పటి వరకు 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని ఇంకా మరో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని అన్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలలో కాంటాలు అయి 30వేల క్వింటాళ్ల బస్తాలు లోడింగ్ కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వెంటనే ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టి ధాన్యం మిల్లులకు తరలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే ఇసుక లారీలను కూడా ఉపయోగించాలని కలెక్టర్ కు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ కు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూజలు

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకలు సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీర్వాదలు మండలగూడెం గ్రామ ప్రజలందరిపై నిండుగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మంచి మనసుతో దుర్గమ్మ తల్లిని కొలిస్తే ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. దుర్గమ్మ దీవెనలతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్థానిక సర్పంచ్ రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు



# రోహిన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితులు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రోహిన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు రోహిన్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

# సేవ కార్యక్రమంలో అమ్మ ట్రస్ట్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన నమోజు వీరాచారీ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించి 25 కేజీల బియ్యం,నిత్యావసరాలు,కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, పాల్గొని మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించారు. సేవా కార్యక్రమాల్లో అమ్మ చారిటబుల్ ట్రస్టు నిరంతరం ముందుకు వెళుతుందని అన్నారు. పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన దేవగిరి సౌజన్య అనిల్ శర్మ కి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, జీడి సమ్మయ్య మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల వద్ద దిగుమతిని వేగవంతం చేయాలి




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైస్ మిల్లుల వద్ద దిగుమతిని వేగవంతం చేసి అదనపు లారీలను ఐకెపి సెంటర్లకు పంపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు సోమ సత్యం కోరారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ ఎస్ సరస్వతి కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీల కొరత బాగా ఉందని ఐకెపి సెంటర్లలో సరిగ్గా లారీలు రావడం లేదని రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇప్పుడు వచ్చే లారీల కంటే అదనపు లారీలను కేటాయించి ధాన్యం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల కొమురయ్య, జిట్టబోయిన కుమార్, పి నరేష్, డీ కొమురయ్య, ఏ అనిత, జి వేణు, జి యాకయ్య, వీ రాజు, శ్రీను నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341